RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana | సంపుటి : 04 | సంచిక : 37 | ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ | సోమవారం 05-01-2026 | పేజీలు -6 | వెల: రూ. 05.00

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

# న్యూయార్క్ జైలుకు మదురో

## వెనిజులా అధ్యక్షురాలిగా రోడ్రిగుయెజ్

- అమెరికా చర్యను తప్పుపడుతున్న ప్రపంచ దేశాలు
- ఖండించని మోదీ సర్కార్....
  నేడు భద్రతామండలి సమావేశం
- క్యూబా, మెక్సికో, కొలంబియాకు ట్రంప్ బెదిరింపులు
- న్యూయార్క్ కోర్టులో తన అరెస్టుపై మదురో పిటిషన్



వాషింగ్టన్/కారకాస్ -

కారకాస్‌లో అమెరికా దళాలు నిర్బంధించిన వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రస్తుతం న్యూయార్క్ జైలులో ఉన్నారు. ఆయనను అమెరికా ప్రభుత్వం జైలు వంటి డిటెన్షన్ సెంటర్‌కు తరలించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా వచ్చిన డబ్బుతో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న (నార్కో-టెర్రరిజం) ఆరోపణపై అక్కడ మదురోను విచారిస్తారు. మదురో దంపతులను సోమవారం న్యాయస్థానం ముందు హాజరు పరుస్తారని తెలుస్తోంది. మదురో అమెరికా నిర్బంధంలో ఉన్న నేపథ్యంలో వెనిజులా ఉపాధ్యక్షురాలైన డెల్సీ రోడ్రిగుయెజ్‌ను తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాల్సిందిగా వెనిజులా సుప్రీంకోర్టు ఆదేశించింది. పరిపాలనను కొనసాగించడానికి, దేశ రక్షణను కాపాడడానికి రోడ్రిగుయెజ్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపింది. మదురోను తక్షణమే విడుదల చేయాలని రోడ్రిగుయెజ్ అమెరికాను డిమాండ్ చేశారు. అమెరికా దళాల అధీనంలో ఉన్నప్పటికీ ఆయనే దేశానికి అధ్యక్షుడని స్పష్టం చేశారు. మదురో దంపతులు సజీవంగానే ఉన్నారనడానికి ఆధారాలు చూపాలని పట్టుప ట్టారు. మరోవైపు వెనిజులాను ప్రస్తుతానికి తామే పరిపాలిస్తామని అమెరికా అధ్యక్షుడు

-మిగతా 2 లో



## నేడు అసెంబ్లీలో హిల్ట్ పాలసీపై చర్చ

- వివిధ శాఖల గెజిట్ నోటిఫికేషన్లను టేబుల్ చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఉదయం సభ ప్రారంభం కాగానే శాసన సభ, మండలిలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం

హైదరాబాద్ -- జనవరి 04 అక్షర వేదం

శాసనసభలో సోమవారం హైదరాబాద్ ఇండిస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ (హిల్ట్) పాలసీపై స్వల్ప కాలిక చర్చ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ శాఖలకు చెందిన గెజిట్ నోటిఫికేషన్లను ఉభయ సభల్లో టెబుల్ చేయనున్నారు. అలాగే తెలంగాణ యూనివర్సిటీస్, గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ అమెండ్‌మెంట్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. తెలంగాణ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వార్షిక నివేదికను మంత్రి తుమ్మల ఉభయ సభల్లో ఉంచనున్నారు. తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయిమెంట్స్ టూ పబ్లిక్ సర్వీసెస్ అండ్ పే స్ట్రక్చర్ అమెండ్‌మెంట్ బిల్లును ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఉభయ సభల్లో ప్రవేశ పెట్టనున్నారు. మంత్రి సీతక్క

-మిగతా 2 లో

## పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌ను

# అడ్డుకుందాం

### న్యాయ నిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు


- నేడు సుప్రీంలో ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్ విచారణకు రాక
- కేంద్రం అనుమతులివ్వకుండా ఆదేశించండి
- పిటిషన్‌లో కోర్టును కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- సీఎం రేవంత్‌రెడ్డి , నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో ప్రత్యేకంగా సమావేశం

హైదరాబాద్ -- జనవరి 04 అక్షర వేదం

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు సీనియర్ న్యాయ నిపుణులతో చర్చలు జరిపింది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్ సోమవారం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో ప్రత్యేకంగా

-మిగతా 2 లో





## విమానాల్లో పవర్ బ్యాంక్‌లు వాడొద్దు

- ప్రయాణికుల భద్రత దృష్ట్యా డీజీసీఏ కఠిన నిబంధనలు
- లగేజీలో తీసుకెళ్లేందుకు మాత్రం వాటికి అనుమతి
- కేంద్ర పౌర విమానయాన శాఖ నిబంధనలు కఠినతరం

న్యూఢిల్లీ:- జనవరి 04 అక్షర వేదం

విమానాల్లో ప్రయాణికులు పవర్ బ్యాంక్‌లు వాడటంపై నిషేధం విధిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖ నిబంధనలు కఠినతరం చేసింది. భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ విషయమై విమానాశ్రయాల్లో మైక్‌ల ద్వారా ఆ శాఖ విస్తృతంగా ప్రచారం చేస్తున్నది. విమానంలో ఎవరైనా పవర్ బ్యాంకులను వాడుతూ కనిపిస్తే వెంటనే వారిని ఆ పని చేయకుండా సిబ్బంది వారిస్తున్నారు. లిథియం అయాన్ బ్యాటరీలు కలిగి ఉండే పవర్ బ్యాంక్‌లు

-మిగతా 2 లో



## ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు..

- అసోం కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్‌గా నియామకం
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ

న్యూఢిల్లీ-

కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీకి ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ ఏడాది అసోంలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ స్క్రీనింగ్ కమిటీ చైర్మెన్‌గా ఆమెను నియమించింది ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రియాంక కమిటీలో లోక్‌సభ ఎంపీలు ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్ ఉలకతో పాటు సిరివెల్ల ప్రసాద్‌ను సభ్యులుగా నియమించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన అంతర్గత సంప్రదింపులు వంటివి ఈ కమిటీ నిర్వహించనుంది. ఇక, పశ్చిమ బెంగాల్, కేరళ. తమిళనాడు, పుదుచ్చేరిలకు కూడా స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై కక్ష పాలమూరుపై పగ

- అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి
- రాష్ట్ర హక్కుల కోసం ప్రజాపోరాటం చేస్తాం : మాజీమంత్రి హరీశ్‌రావు
- తెలంగాణ భవన్‌లో 'నదీ జలాలు- కాంగ్రెస్ ద్రోహాలు'పై పీపీటీ

హైదరాబాద్ -- జనవరి 04 అక్షర వేదం

తెలంగాణకు నెంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. 'నదీ జలాలు- కాంగ్రెస్ ద్రోహాలు'అనే అంశంపై ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ఇచ్చారు. అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కట్టుకథలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిట్ట కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెప్పి సభను, ప్రజలను తప్పుదోవ పట్టించిన రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ

-మిగతా 2 లో



## క్యూబాలో ఆందోళనలు

- వెనిజులా కోసం త్యాగాలకు సిద్ధం
- క్యూబా అధ్యక్షుడు డియాజ్ కానెల్

2 లో




## ఒక్కమాటకే అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తారా?

- తెలంగాణకు 3 శాతం నీటివాటా తగ్గించేఒప్పందానికి సంతకం చేసింది మీరుకాదా?
- హరీశ్‌రావుకు కవిత సూటి ప్రశ్న
- 'పాలమూరు-రంగారెడ్డి'పై అసెంబ్లీలో ప్రభుత్వం అబద్ధాలు
- ఆల్మట్టి ఎత్తు పెంపు, అప్పర్ భద్రకు జాతీయహోదాను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలి
- కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలి
- మీడియాతో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల కవిత

సూర్యాపేట -- జనవరి 04 అక్షర వేదం

ముఖ్యమంత్రి హరీశ్‌రావును ఒక్క మాట అన్న వెంటనే బీఆర్ఎస్ సభను బాయ్ కాట్ చేస్తుందా అని తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత హరీశ్‌రావును ప్రశ్నించారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ఒక డ్రామా చేస్తే, బీఆర్ఎస్ మరో డ్రామా చేస్తోందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు అబద్ధాలు చెప్పిందని ఆరోపించారు.

-మిగతా 2 లో



## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

- విదేశీ పర్యటన ముగించుకుని ఆదివారం హైదరాబాద్ వచ్చిన సీఎం
- సాయిబాబా మృతి పార్టీకి తీరని లోటు
- పిన్నమనేని సాయిబాబా కుటుంబానికి పరామర్శ
- ఆ కుటుంబానికి అండగా ఉంటాం
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

హైదరాబాద్ :-

కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతానని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిన్నమనేని సాయిబాబా ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విదేశీ పర్యటన ముగించుకుని ఆదివారం హైదరాబాద్ వచ్చిన సీఎం చంద్రబాబు విమానాశ్రయం నుంచి నేరుగా సికింద్రాబాద్‌లోని సాయిబాబా నివాసానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతి సందర్భంలోనూ స్వాగతం పలికి, టీడీపీ విధేయుడుగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో వికలాంగుల కమిటీ చైర్మన్‌గా

-మిగతా 2 లో



## విమానాల్లో పవర్ బ్యాంక్‌లు వాడొద్దు

మొదటి తరువాయి



దెబ్బ తిన్నా, ఎక్కువగా వేడెక్కినా, సరిగా పని చేయకపోయినా అగ్ని ప్రమాదానికి కారణమయ్యే అవకాశాలున్నాయి. విమానం క్యాబిన్ లోపల చిన్న బ్యాటరీ పేలినా దాని ప్రభావం త్వరగా వ్యాపించి నియంత్రించడం కష్టమవుతుంది. నిబంధనల ప్రకారం పవర్ బ్యాంకులను క్యాబిన్ లగేజీలో మాత్రమే అనుమతిస్తారు. అయితే వాటిని ప్రయాణ సమయంలో ఉపయోగించకూడదు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ప్రయాణానికి ముందుగానే తమ ఫోన్లు తదితర పరికరాలను పూర్తిగా చార్జింగ్ చేసుకొని ఉంచుకోవాలని.. భద్రత దృష్ట్యా నిబంధనలు కఠినంగా అమలు చేయడానికి వారు సహకరించాలని విమానయాన శాఖ విజ్ఞప్తి చేసింది.

## పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుందాం

మొదటి తరువాయి

సమావేశమయ్యారు. ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్నిఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్ కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను పూనుకుంది. తక్షణమే పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ పనులు ఆపేలా సుప్రీంకోర్టు ఆదేశించాలని పలు అంశాలను ప్రస్తావించింది. మొదట్లో ఆమోదించిన మేరకు పోలవరం ప్రాజెక్ట్ పనుల స్వరూపం ఉండాలనీ, విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కావని పిటిషన్‌లో స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫిజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. అందుకు సంబంధించి కేంద్ర జల సంఘం, కేంద్ర జల మంత్రిత్వ శాఖ, గోదావరి నీటి యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందనీ, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొంది.

## నేడు అసెంబ్లీలో హిల్ట్ పాలసీపై చర్చ

మొదటి తరువాయి

పంచాయతీ రాజ్ శాఖ బిల్లును మండలిలో ప్రవేశపెట్టనున్నారు. ఉదయం సభ ప్రారంభం కాగానే శాసన సభ, మండలిలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టనున్నారు.

## క్యూబాలో ఆందోళనలు

**వెనిజులా కోసం త్యాగాలకు సిద్ధం : క్యూబా అధ్యక్షుడు డియాజ్ కానెల్**




**హవానా**

అమెరికా దుర్మార్గానికి వ్యతిరేకంగా క్యూబ్యాలో ఆందోళనలు హోరెత్తాయి. అమెరికా రాయబార కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో స్వయంగా ఆ దేశ అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్ కానెల్ పాల్గొని మాట్లాడారు. వెనిజులా మా మిత్ర దేశమని క్యూబన్ల మద్దతు ఉంటుందని తెలిపారు. అమెరికా చేసింది అనాగరికమైన కిడ్నాప్ అని విమర్శించారు. ఇది ఉగ్రవాద చర్యగా పేర్కొన్నారు. అంతేకాదు గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ జియోనిజం చేసిన నేరాలతో పోల్చదగినదని అమెరికాపై విరుచుకుపడ్డారు. వెనిజులాకు తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వెనిజులా కోసం, క్యూబా కోసం త్యాగాలకు, మా రక్తాన్ని కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని డియాజ్ కానెల్ ప్రకటించారు.

**అమెరికా అహంకార వ్యాఖ్యలు**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శనివారం మీడియాతో మాట్లాడుతూ క్యూబాను బెదిరించారు. క్యూబా అస్సలు బాగా లేదు అని, అది చాలా దారుణంగా విఫలమవుతున్న దేశం అని వ్యాఖ్యానించారు. అయితే, క్యూబాపై సైనిక చర్యను పరిశీలించడం లేదని, క్యూబా తనంతట తానుగా పతనం అవుతుండంటూ అహంకారంగా మాట్లాడారు. అలాగే క్యూబన్ వలసదారుల కుమారుడుగా చెప్పుకు తిరుగుతున్న విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో క్యూబా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను హవానాలో ఉండి, ప్రభుత్వంలో ఉంటే, చాలా ఆందోళన చెందుతానంటూ బెదిరించారు. అయితే ఈ వ్యాఖ్యలను క్యూబన్ ప్రభుత్వం ఖండించింది. త్యాగాలతో నిర్మించిన దేశం అగ్రరాజ్య బెదిరింపులకు లొంగిపోదని తెలిపింది.

# న్యూయార్క్ జైలుకు మదురో

మొదటి తరువాయి



డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తమ తదుపరి లక్ష్యం క్యూబా, మెక్సికో, కొలంబియా కావచ్చునని ఆయన చెప్పారు. వెనిజులా ప్రతిపక్షలపై కూడా ట్రంప్ మండిపడ్డారు. కాగా అమెరికా దాడిలో కారకాస్‌కు తూర్పున ఉన్న హగ్యురోట్‌లోని విమానాశ్రయం దెబ్బతింది. కాలిపోయిన యంత్రాలు, దెబ్బతిన్న విమానం, భవనంతో పాటు నేలపై కొన్ని శిథిలాలు కన్పిస్తున్నాయి. దాడి కారణంగా రాజధానిలో అనేక వాహనాలు పూర్తిగా తగలబడి పోయాయి. జనావాసాలపై కూడా అమెరికా సైన్యం దాడి చేసిందని వెనిజులా ఆరోపించింది. మృతులు, క్షతగాత్రుల సంఖ్యను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. ఓ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌పై దాడి జరిగిందని, అందులో 40 మంది ఉన్నారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది.

**హ్యాపీ న్యూ ఇయర్ : అధికారులతో మదురో**

అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డీఈఏ) అధికారులు మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను తీసుకొని ఏజెన్సీ కేంద్ర కార్యాలయంలోకి వెళుతున్న దృశ్యాల వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. చేతికి సంకెళ్లతో ఉన్న 63 సంవత్సరాల మదురో నల్లని హుడ్ ఉన్న స్వెట్‌షర్ట్ ధరించి 'డీఈఏ ఎన్‌వైడీ' అని రాసి ఉన్న నీలి రంగు తివాచీ పరచిన కారిడార్‌లో నడుస్తూ కన్పించారు. ఆయన ఆ గదిలో అధికారులకు శుభరాత్రి, నూతన సంవత్సర శుభాకాంక్షలు అని చెప్పడం విన్పించింది. మదురోను ముందుగా సైనిక స్థావరానికి తీసికొని వెళ్లి ఆ తర్వాత న్యూయార్క్ నగరానికి తరలించారు. అక్కడి నుంచి బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌కు చేర్చారు. అది ఓ జైలు లాంటిది. కాగా మదురో కుమారుడు నికొలస్ ఎర్నెస్టో మదురో గెయెర్రాపై కూడా అమెరికా ఆరోపణలు మోపింది.

**తక్షణమే విడుదల చేయండి : ప్రపంచ దేశాల డిమాండ్**

యుద్ధాలను ప్రారంభించబోనని, వాటిని ఆపుతానని గప్పాలు కొట్టిన ట్రంప్ తాజాగా వెనిజులాపై దురాక్రమణ జరిపి దేశాధ్యక్షుడిని నిర్బంధించడాన్ని అనేక దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయి. మదురో అక్రమ నిర్బంధంపై పలు దేశాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. నికొలస్ మదురోను, ఆయన భార్యను వెంటనే విడుదల చేయాలని చైనా విదేశాంగ శాఖ డిమాండ్ చేసింది. కారకాస్‌పై జరిగిన దాడిని ఉత్తర కొరియా తీవ్రంగా ఖండించింది. ఇది వెనిజులా సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమే అవుతుందని మండిపడింది.

మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా అమెరికా దాడులను నిరసించారు. దాడులపై పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మదురో నిర్బంధం అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనేనని తెలిపారు. మదురోను, ఆయన భార్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మదురో పట్ల సానుకూలత లేని బ్రిటన్ కూడా అమెరికా చర్యను స్వాగతించ లేదు. కాగా ట్రంప్ చర్యను లాస్ ఏంజెల్స్ మేయర్ కరెన్ బాస్ తప్పుపట్టారు. ఈ చర్య గందరగోళానికి, హింసకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యను అమెరికా ప్రజలు కోరుకోవడం లేదని చెప్పారు. అమెరికాలోని పలు నగరాలలో కూడా ట్రంప్ చర్యపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**ఖండించని భారత్**

వెనిజులా పరిణామాలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ మదురో నిర్బంధాన్ని ఖండించకపోవడం గమనార్హం. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, శాంతి, సుస్థిరత సాధించాలని సంబంధిత పక్షలను కోరింది. వెనిజులా రాజధాని కారకాస్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులను సంప్రదిస్తోందని, వారికి అవసరమైన సాయం అందిస్తోందని విదేశాంగ శాఖ తెలిపింది. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అనవసరపు ప్రయాణాలు మానుకోవాలని భారతీయు లకు సూచించింది.

## ఒక్క మాటకే అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తారా?



మొదటి తరువాయి

సూర్యాపేటలో జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో విచిత్ర పరిణామాలు చోటు చేసుకున్నాయని, అసలు సెషన్‌లో ప్రతిపక్షమే లేకుండా సభ సాగిందన్నారు. దీనివల్ల కృష్ణా జలాలపై సమగ్ర చర్చ జరగలేదని అన్నారు. కృష్ణానది విషయంలో స్టేక్ హోల్డర్స్ అయిన మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అంశాలపై చర్చించాల్సి ఉండగా, అపెక్స్ కౌన్సిల్‌లో మాట్లాడి వచ్చిన అంశాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. కృష్ణా వాటర్ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులో కూడా రెండు రాష్ట్రాలను మాత్రమే ఉంచి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కర్నాటక ప్రభుత్వం ఆల్మట్టిడ్యామ్ ఎత్తును ఐదు మీటర్లు పెంచుతున్నారని, దీనివల్ల తెలంగాణ వంద టీఎంసీల వరకు నీటిని నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. కానీ దీనిపై ఏమాత్రం చర్చ జరపకుండా ఒక లేఖ రాసి ప్రభుత్వం సైలెంట్‌గా ఉండిపోయిందని ఆరోపించారు. కర్నాటక ఎన్నికల కోసం అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇచ్చిందని, దీనివల్ల తుంగభద్రకు రావాల్సిన నీళ్లు ఆగిపోతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అప్పర్‌భద్రకు జాతీయ హోదా ఇవ్వడాన్ని, ఆల్మట్టి ఎత్తు పెంపును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి, నారాయణపేట్-కొడంగల్ ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలోనే 77.5 టీఎంసీలు కేటాయిస్తే, ఇప్పుడు 40 టీఎంసీలకే ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

## కాళేశ్వరంపై కక్ష పాలమూరుపై పగ

మొదటి తరువాయి

చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదిలో 811 టీఎంసీల్లో ఆంధ్రకు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించింది కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. ఏపీ పునర్విభజన చట్టంలోనే ఇది ఉందన్నారు. దీంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కాంగ్రెస్ మరణశాసనం రాసిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలోనే కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిద్దామంటూ నిర్ణయించిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రశ్నిస్తే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని చెప్పారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు లోపాయికారి ఒప్పందం జరిగిందన్నారు. తెలంగాణ ప్రాజెక్టులను కుట్రపూరితంగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరంపై కక్షగట్టారనీ, పాలమూరుపై పగబట్టారని అన్నారు. పాలమూరుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్, టీడీపీ ద్రోహం చేస్తే రేవంత్‌రెడ్డి దాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

మొదటి తరువాయి



సేవలందించడం అభినందనీయమన్నారు. సాయిబాబా కుటుంబం సమస్యల్లో ఉన్నట్లు తెలిసిందని, వారిని ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాయిబాబా ఇంటి వద్ద తనను కలిసిన మీడియా ప్రతినిధులతో చంద్రబాబు మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై త్వరలోనే అన్ని విషయాలు చెబుతానని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.


# పెంపుడు పిల్లి, కుక్కపైనా నిఘా పెట్టి!

### మదురోను నిర్బంధించడంలో పకడ్బందీగా వ్యవహరించిన అమెరికా

### మదురో నివాసం నమూనా నిర్మాణం

**వాషింగ్టన్**

వెనెజువెలా అధ్యక్షుడు మదురోను బంధించడంలో అమెరికా అత్యంత పకడ్బందీగా వ్యవహరించింది. మదురోకు సంబంధించిన ప్రతి విషయాన్నీ సేకరించింది. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ) రహస్య బృందం నిరుడు ఆగస్టులో వెనెజువెలా రాజధాని నగరం కారకాస్‌లో అడుగు పెట్టింది. ఈ బృందంలో అనుభవజ్ఞులైన ఏజెంట్లు ఉన్నారు. మదురో ప్రతి కదలికను నిశితంగా గమనించడమే వారి విధి. ఈ బృందం సభ్యులు ఇతరులు గుర్తు పట్టకుండా వీధుల్లో



తిరిగారు. కొన్ని నెలలపాటు మదురో కదలికలను గమనించారు. ఆయన ఉదయాన్నే ఏం చేస్తారు? ఎక్కడికి వెళ్తారు? ఎవరితో మాట్లాడతారు? ఆయన అలవాట్లు ఏమిటి? ఆయన పెంపుడు జంతువుల అలవాట్లు ఏమిటి? వంటి వివరాలను కూడా సేకరించారు. మదురోకు సన్నిహితంగా ఉండే అంతర్గత సభ్యుల్లో ఒకరు అమెరికన్ ఇన్‌సైడర్ కావడంతో అత్యంత ముఖ్యమైన వివరాలు ఈ ఆపరేషన్ నిర్వహించడానికి ఉపయోగపడ్డాయి. అంతేకాకుండా, అనేక అమెరికన్ స్టెల్త్ డ్రోన్లు ఆకాశంలో ఎగురుతూ, రహస్యంగా వీడియోలు, ఫొటోలను తీసి, పంపిస్తూ ఉండేవి.

**మదురో నివాసం నమూనా నిర్మాణం**

మదురో ప్రెసిడెన్షియల్ ప్యాలస్ పూర్తి స్థాయి నమూనాను కెంటకీలో జాయింట్ స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ నిర్మించింది. దాడులను అనేకసార్లు రిహార్సల్ చేసింది. మదురోను అరెస్ట్ చేసే ఆపరేషన్‌కు 'ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్' అని పేరు పెట్టారు. స్టీల్ డోర్స్‌ను పగలగొట్టడం, చీకట్లో నడవడం, ఎదురయ్యే ప్రమాదాన్ని తిప్పికొట్టడానికి సిద్ధమవడంలో రాత్రి, పగలు తేడా లేకుండా ఈ బృందంలోని సభ్యులకు శిక్షణ ఇచ్చారు. మదురో తరచూ 6-8 ప్రదేశాలకు మారుతూ ఉంటారని డెల్టా ఫోర్స్‌కు తెలిసింది. సాయంత్రం అయ్యే వరకు ఆయన ఎక్కడ బస చేస్తారో స్పష్టత ఉండదు.

# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా..

**-స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం**
**-అండగా ఉంటూ.. ఆర్థిక చేయూతనిస్తూ...**



**అక్షర వేదం/నల్గొండ/ శాలిగౌరారంబీజనవరి 04,** స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తిరగడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండడం.. శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన వారంతా ఒకే బడిలో చదివారు.ఏళ్ళుగా స్నేహం చేస్తున్నారు. వృత్తిరిత్యా వేరు ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా తమ స్నేహితుడు మృతి చెందాడు. ఆప్త మిత్రుణ్ని కోల్పోవడంతో ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. వివరాల్లోకి వెళితే శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన ఈనాడు దినపత్రిక గ్రామీణ విలేకరి తాళ్లూరి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతోంది.విషయం తెలుసుకున్న 1994-95 లో పదవ తరగతి పూర్తి చేసిన స్నేహితులు డబ్బులు జమ చేసుకుని రూ 53 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.గతంలో అనారోగ్యం గురైనప్పుడు వైద్య ఖర్చులు కింద 22 వేలు ఇచ్చారు.గ్రామంలో ఇలా వారు చేస్తున్న సహాయానికి గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు టి.నర్సింహమూర్తి, బొడ్డు వెంకన్న,టి.అంజయ్య, జమ్ము వెంకన్న, నారగోని వీరయ్య,తోట సోమయ్య,బట్ట సైదులు, బోన్గరి ధనుంజయ,ఓగోటి శంకర్, సిరందాసు రాజు,రాము,పడాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాయ్ ఆఫ్ యోగ కాన్వకేషన్-2026





**హైదరాబాద్, జనవరి 04 (అక్షర వేదం) :** యోగాతో సాధారణ శారీరక వ్యాయామాన్ని మించిన ప్రయోజనాలు ఉండడం వల్లనే పాశ్చాత్య ప్రపంచం కూడా యోగ పట్ల ఆకర్షితులై ఆచరిస్తున్నారని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అన్నారు. జాయ్ ఆఫ్ యోగ అకాడమీ తన 18వ వార్షికోత్సవం, యోగా టీచర్ ట్రైనింగ్ కోర్స్ కాన్వకేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆరోగ్యం మాత్రమే కాదు యోగ వల్ల అందమైన ఆకృతి రక్తపోటు అదుపులో ఉంటుందని అమెరికా కెనడా మొదలగు పాశ్చాత్య దేశాలలో కూడా యోగ కేంద్రాలలో అందరూ క్రమం తప్పకుండా యోగబ్యాసం చేస్తారని వివరించారు. ఓయూ జాయింట్ డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొ.అలీ మాట్లాడుతూ నడుము నొప్పి ఆర్థరైటిస్, డయాబెటిక్ బ్లడ్ ప్రెషర్ వంటి దీర్ఘకాలిక నొప్పుల నుండి యోగా ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా జయ యోగ ఎండీ యు.వి.నాగలక్ష్మ గత 18 ఏళ్లుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కాన్వకేషన్ లో నాగరాజ్ సాయి చక్రవర్తి, కిరణ్మయి, డా.చంద్రశేఖర్, జాయ్ ఆఫ్ యోగ ఇన్స్టిట్యూట్ విద్యార్థి సమన్వయకర్తలు నిహారిక, రాధిక, శ్రీలహరి, శ్యామకృష్ణ సహకారంతో ఘనంగా ముగిసింది. అనేకమంది విద్యావేత్తలు యోగా నిపుణులు పాల్గొని ప్రసంగించారు. జాయ్ ఆఫ్ యోగ యోగ డైరెక్టర్ గా అపారమైన సేవలందిస్తూ ప్రజలలో యోగ పై అనేక కార్యక్రమాలు చేసి ఎన్నో అవార్డు పొందిన యువి నాగలక్ష్మని అందరూ ప్రశంసించి సన్మానించారు. ఈ సందర్భంగా వారికి సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రధానం చేశారు.

# అడ్వకేట్ పొన్నం రవీందర్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించిన యాదవ జేఏసీ

**-అడ్వకేట్లు అందరూ పొన్నం రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి**
**-యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపు**



**హైదరాబాద్, జనవరి 04 (అక్షర వేదం) :** నీతి నిజాయితీగా పని చేస్తున్న అడ్వకేట్ పొన్నం రవీందర్ కు యాదవ జేఏసీ సంపూర్ణ మద్దతును ప్రకటించినట్లు యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ నగర్ లో పొన్నం రవీందర్ ను కలిసి యాదవ జేఏసీ నాయకులు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పొన్నం రవీందర్ కు రాష్ట్రంలోని అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతున్న అడ్వకేట్ అన్నారు. అడ్వకేట్లు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు పొన్నం రవీందర్ కు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి భీనవేని మల్లేష్ యాదవ్, యూత్ అధ్యక్షుడు గంగుల మధు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్, యాదవ జేఏసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి లో ముగ్గుల సంప్రదాయం పురాతనమైనది.

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**




**అక్షర వేదం/ వనపర్తి:** వనపర్తి పట్టణ కేంద్రంలో వెంగళరావు కాలనీలో ఆంధ్రజ్యోతి ఏబీఎన్ జిల్లా ఇంచార్జ్ భాస్కర్ , కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ ముగ్గులు కేవలం ఇంటి అలంకరణే కాదు, వాటి వెనుక ఆధ్యాత్మిక, ఆరోగ్య, సామాజిక కారణాలు ఉన్నాయి అని ఇవి దుష్టశక్తులను నివారించి, లక్ష్మదేవిని ఆహ్వానించి, పశుపక్ష్యదులకు ఆహారం అందించి, మెదడు చురుకుదనాన్ని పెంచి సంప్రదాయాలను, సంస్కృతిని తెలియజేస్తాయి అని అన్నారు. వనపర్తి పట్టణం అయినప్పటికీ సాంప్రదాయాలను గౌరవిస్తూ ముగ్గులు వేస్తున్న మహిళాలను అభినందించారు. ముగ్గుల పోటీలో 84 మంది పాల్గొనగా ముగ్గురిని విజయతలుగా ప్రకటించడం జరిగింది. మొదటి బహుమతి మానస, రెండో బహుమతి శివమ్మ, మూడో బహుమతి శ్రీలక్ష్మ లకు నగదు, షీల్డ్ లతో సత్కరించడం జరిగింది.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,ధనలక్ష్మ, కదిరే రాములు యాదవ్, గడ్డం వినోద్, పలుస శంకర్ గౌడ్, బాబా, నాగరాజు,కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విజ్ డమ్ విద్యార్థులు





**అక్షర వేదం/రాయికల్: జనవరి 4:** 11వ తెలంగాణ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెట్ పెల్లి మినిస్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ విస్డం హై స్కూల్ కి చెందిన విద్యార్థులు చిదుమల్ల శాన్విక (U/12గర్ల్స్) 60 మీ రన్నింగ్ లో ప్రథమస్థానం, మారంపెల్లి శ్రేయష్ (U/14బాయ్స్) షాట్ పుట్ లో ప్రథమ స్థానం,బద్దం ధీత్య (U/10గర్ల్స్) 300 మీ రన్నింగ్ లో ప్రథమ, 60 మీ రన్నింగ్ లో ద్వితీయ బహుమతి సాధించి, ఈ నెల 18 న ఆదిలాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఏలేటి ముతయ్య రెడ్డి తెలిపారు.గెలుపొందిన క్రీడాకారులను విస్డం హై స్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పిఈటి లు రవిష్ రెడ్డి, సునీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పద్మశాలి ముద్దుబిడ్డ కు ఘనంగా సన్మానం చేసిన పద్మశాలి సేవా సంఘం



**రాయికల్ మండలం,జనవరి 4 : అక్షర వేదం** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం పద్మశాలి సేవా సంఘం భవనం ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల వార్డు మెంబర్ గా గెలుపొందిన అనుమల్ల రాజ్ కుమార్ ను పద్మశాలి సేవా సంఘం వారు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పోతు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, కార్యవర్గ సభ్యులు అనుమల్ల రాజేందర్, గుట్ట శ్రీనివాస్, సిరిపురం రాజ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు మోర గణేష్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, కోశాధికారి నామని లక్ష్మనరసయ్య, మోర వెంకటేశ్వర్లు మిట్టపెల్లి వెంకటేశం, అనుమల్ల మహేష్, రాజేందర్, భోగ నర్సయ్య గుట్ట శీను సిరిపురం రాజ్ కుమార్,ఆనంద్, బొమ్మకంటి ఉమేష్, సురేష్, రవి, చిలువేరి మహేష్ ,గణేష్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పద్మశాలి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా సామల్ల గోపి**



**అక్షర వేదం/రాయికల్ జనవరి 04:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున పద్మశాలి సేవా సంఘం భవనంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సామల్ల గోపి , ఉపాధ్యక్షులు ఆడెపు రాము, కోశాధికారి బింగి మురళి, కార్యదర్శి జాప గంగాధర్ , సలహాదారులుగా మచ్చరాజ గంగారం ,స్వర్గం రాజారాం , ఆడెపు గంగాధర్ ,జక్కని పండరి, ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ అధ్యక్షులు భోగరాజు, బైరి గంగాధర్ మధు, శ్రీనివాస్, రాజు మహేష్ ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



**అక్షర వేదం/ రాయికల్ జనవరి 04:**
ఇటిక్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఉప సర్పంచ్ సాయిరెడ్డి లకు గణ సన్మానం సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటిక్యాల్లో యువత గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ స్పోర్ట్స్ లో ముందుకెళ్తున్నారు ఆట పోటీల్లో యువతకి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఇటిక్యాల గ్రామం నుండి ఇద్దరు స్టేట్ లెవెల్ లో సెలెక్ట్ అయినందున. ఇంద్రనిల్,శివ సంతోష్ లను సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ సాయిరెడ్డి పాలమూరు అభినందించారు

## జియాగూడ నల్లపోచమ్మ, తుల్జాభవాని ఆలయంలో శాంతిపూజలు

**-సంజయ్ నగర్ నల్లపోచమ్మ ఆలయంలో భక్తులకు రావుల శ్రీనివాసరావు అన్నప్రసాదాల వితరణ**



**హైదరాబాద్, జనవరి 04 (అక్షర వేదం) :**
జియాగూడ సంజయ్ నగర్ లోని చారిత్రక నల్లపోచమ్మ, తుల్జాభవాని, సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో పౌర్ణమి శాంతిపూజలు, అఖండ హారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. భక్తులు వందలాదిగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రావుల శ్రీనివాస్ రావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువ నేత నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**- పద్మశాలి సేవా సంఘం అధ్యక్షలుగా బోగ రాజు**



**అక్షర వేదం/రాయికల్ జనవరి 04:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున పద్మశాలి యువ నేత సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షలుగా బోగ రాజు , ఉపాధ్యక్షలు సామల్ల మహేశ్, క్యాషియర్ మచ్చ రాజు సలహాదారులుగా సామల్ల రాజకుమార్,ఆడెపు రాము ,తాళ్ల సాయికుమార్, సామల్ల కార్తీక్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోగ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్తీక్ ,రాజు , రాజేష్,సాయికుమార్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రం:-జనవరి 4.**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో మండలంలో పనిచేసే మహిళా ప్రధానోపాధ్యాయులదరినీ మండల విద్యాశాఖ పక్షన మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య నేతృత్వంలో మరియు మండలంలోని సమస్త ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఎంపీడీవో సమావేశ మందిరంలో ఈ రోజు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారిని శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# ప్రజలకు అందుబాటులో ప్రజా పాలన..!

**సన్న బియ్యం, ఉచిత బస్సు పథకంతో రేవంత్ రెడ్డి పాలన ప్రజల గుండెల్లో నిలిచింది.**
**పెద్దపల్లి పార్లమెంట్ పరిధి అభివృద్ధికి 4వేల కోట్ల రూపాయలతో కృషి: ఎంపీ గడ్డం వంశీకృష్ణ.**



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి04**
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజల అభిమానం చూరగొన్నదని, సన్న బియ్యం, ఉచిత బస్సు పథకంతో ముఖ్యమంత్రికి మంచి గుర్తింపు వచ్చిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో ప్రజా పాలనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజలలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. రెండేళ్ల కాలంలో పెద్దపల్లి జిల్లా పార్లమెంటు పరిధిలో తన వంతుగా సుమారు 4వేల కోట్ల రూపాయలు విడుదల చేయించానని పేర్కొన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కనీసం 10 వేల రూపాయలు పెన్షన్లు ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. జిల్లాకు సెమీ కండక్టర్ ఇండస్ట్రియల్ కొరకు కృషి చేస్తున్నామని, రాజకీయ దురుద్దేశంతో గతంలో ఇండస్ట్రీ ఇతర రాష్ట్రాలకు తరలిపోయిందని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో స్కిల్డ్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఈ ఎస్ ఐ ఆసుపత్రి కి అడ్డుపడుతున్న రాజకీయ దుష్టశక్తులను ఎదుర్కొని కాంట్రాక్ట్ కార్మికుల వైద్య సదుపాయాలకు కృషి చేస్తానని తెలిపారు. కాక వెంకటస్వామికి ఈ ప్రాంతం పై ఉన్న అభిమానం తనకు అమితమైన ప్రేమ ఉందని అన్నారు. కుందనపల్లి కన్నాల రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. త్వరలోనే ఎన్ టి పి సి కి 3ఐ800 ప్రాజెక్టు వస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ వంద రోజుల పనికి ఆహార పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం పనికి ఆహార పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు కనెక్టివిటీ, రైల్వే కనెక్టివిటీ ఉన్నదని అభివృద్ధికి పుష్కలమైన స్థలము, నీరు, నిరుద్యోగ యువకులు ఉన్నారని అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. విమానాశ్రయానికి స్థల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వంపై 50 లక్షల రూపాయలు విడుదల చేసిందని కేంద్రం సానుకూలంగా ఉన్నదని పేర్కొన్నారు ఈ ఎస్ ఐ ఆసుపత్రి రాకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణిలో మారు పేర్ల బాధితులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరుతానని వంశీ కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబర్ సలీం పాషా, పి మల్లికార్జున్, గుమ్మడి కుమారస్వామి రాచకొండ కోటేశ్వర్లు, కామ విజయ్, రఫీ, మధు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించిన





**యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**
**కొరివి మండలంలో యుఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా ,కురవి మండల కేంద్రం :-జనవరి 4 .**
సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలవర్షం కురిపించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కోరి మండల గర్ల్స్ ఇన్చార్జి ఉమా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లిరాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బో యిన వీరబాబు హాజరై మాట్లాడుతూ కొరివి మండలంలో వివిధ విద్యాసంస్థల్లో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది అని వీరబాబు మాట్లాడుతూ సామాజిక విప్లవ మూర్తిగా కొనియాడారు... సావిత్రీబాయి పూలే కేవలం ఒక ఉపాధ్యాయురాలు మాత్రమే కాదని, స్త్రీల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.అక్షరం ముక్క రాని కాలంలో, అవమానాలను భరిస్తూ మహిళలకు విద్యను అందించిన ధీరవనిత అని ప్రశంసించారు. మహిళా సాధికారతకు ఆమె వేసిన పునాదులే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి కారణమని పేర్కొన్నారు, సతి సహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటాన్ని, వితంతు పునర్వివాహాల కోసం ఆమె పడ్డ తపనను విద్యార్థులకు వివరించారు.నేటి తరం బాలికలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఘన నివాళి అనంతరం విద్యార్థినులతో కలిసి సావిత్రీబాయి పూలే చిత్రపటంపై పూలవర్షం కురిపించి, ఆమె చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు స్వాతి లహరి శ్రావ్య జ్యోతి మమత విద్యార్థినులు పాల్గొన్నారు.

# నాయకత్వలోపం ఉంటే పార్టీ మనుగడకు ప్రమాదం..



**- అభివృద్ధి పనులు..సేవలు అందిస్తే ఓట్లు వేయరా**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**అక్షర వేదం /మంథని**
నాయకత్వలోపం ఉంటే పార్టీ మనుగడకే ప్రమాదంఏర్పడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. మల్హర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్హర్ మండలానికి ఒక మంచి పేరు ఉందని, ఆనాడు మల్హర్రావు ప్రజల కోసం పని చేసి ప్రాణాలు అర్పించిన నాయకుడి పేరుగా నిలిచిపోయిందన్నారు. ఆనాడు టీడీపీకి కంచుకోటగా ఉన్న మల్హర్ మండలం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగామారిందన్నారు. అయితే నాయకత్వలోపం మూలంగా ఈనాడు కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక చోట్ల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను బరిలో నిలుపలేదని, ఎక్కడైనా నిలిపితే వారికి వెన్నుపోటు పొడిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు మల్హర్ మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు మంథనిలో ఉంటే కనీసం వాటిని తరలించడంలో అప్పటి పాలకులు విఫలం అయ్యారని, ప్రభుత్వ పనుల కోసం నిత్యం ఈ మండల వాసులు అనేక ఇబ్బందులు పడుతుండే వారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండల ఆఫీసులను ఇక్కడకు తరలించామన్నారు. అలాగే ఒక్క ఆరెవాగుపై బ్రిడ్జి తప్ప ఈనాడు నిర్మించిన అన్ని బ్రిడ్జిలు బీఆర్ఎస్హయాంలోనే నిర్మించామన్నారు. అభివృద్ధిపనులు, పథకాలు, సేవలు చేస్తే ఈ మండలంలో ఓట్లు వేయరా అని ఆయన ప్రశ్నించారు. తాడిచర్లను నిర్వీర్యం చేసి డేంజర్ జోన్ అంశాన్ని పట్టించుకోకుండా ఆ సమస్యకు పరిష్కారం చూపకుండా అధికారులతో మాట్లాడని స్థానిక ఎమ్మెల్యేకు ఓట్లు వేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. తాను అనేక గ్రామాలను అనుసంధానం చేస్తూ ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేసి కిషన్రావుపల్లి మీదుగా రోడ్డు నిర్మాణం చేసి భూపాలపల్లికి రవాణా సౌకర్యం కల్పించిన విషయం వాస్తవం కాదా అన్నారు. తాను అందుబాటులో ఉండటం లేదా లేక మీ సమస్యలను పట్టించుకోవడం లేదా అని ఆయన వాపోయారు. నాయకులు ఖచ్చితంగా పార్టీని కాపాడుకోవాలని, ఆ దిశగానే పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కళాకారుల ప్రోత్సాహమే ధ్యేయం

**యక్షగాన కళాకారులకు తబలాలు,తాళాల పంపిణీ సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు**



**బచ్చన్నపేట జనవరి 04(అక్షర వేదం)**
కళలను నమ్ముకున్న కళాకారులను ఆదుకోవడంలోనూ, వారిని ప్రోత్సహించడంలోనూ ఎల్లప్పుడూ ముందుంటానని బచ్చన్నపేట సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్,ఇందిరానగర్ గ్రామాల యక్షగాన కళాకారులు తమ ప్రదర్శనలకు అవసరమైన వాయిద్య పరికరాలు లేక ఇబ్బంది పడుతున్నామని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.కళాకారుల విన్నపానికి సానుకూలంగా స్పందించిన సర్పంచ్, తన సొంత ఖర్చుతో వారికి కావాల్సిన తబలాలు, తాళాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ కళలను కాపాడుతున్న కళాకారుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కళాకారులు ఆర్థికంగా ఎదిగినప్పుడే ప్రాచీన కళలు మనుగడలో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. తమ విన్నపాన్ని మన్నించి తక్షణమే వాయిద్యాలను అందజేసినందుకు కళాకారులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారులు అల్వాల గాలయ,గుడ్ల నరసయ్య, గంధమల్ల జంపయ్య, గంధమల్ల కిష్టయ్య, భావండ్లపల్లి యాదగిరి, అల్వాల మల్లయ్యలతో పాటు కుల పెద్దలు కర్రె శ్రావణ్ కుమార్, పైసా ప్రసాద్, కర్రె బాస్కర్, భావండ్లపల్లి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు విజ్ఞప్తి

**-వినతి పత్రం అందజేసిన జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్**



**కమాన్ పూర్, జనవరి 04 (అక్షర వేదం) :**
జూలపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఆదివారం మర్యాద పూర్వకంగా కలసి జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంపీ తెలిపారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం మేజర్ గ్రామపంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షలు నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రం:-**
జనవరి 4. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో మండలంలో పనిచేసే మహిళా ప్రధానోపాధ్యాయులదరినీ మండల విద్యాశాఖ పక్షన మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య నేతృత్వంలో మరియు మండలంలోని సమస్త ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఎంపీడీవో సమావేశ మందిరంలో ఈ రోజు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారిని శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## సాయిన్నా దశదిన కర్మ కార్యక్రమమునకు దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .



**అక్షర వేదం /కర్బాలా మైదాన్, నెక్లెస్ రోడ్ ,సికింద్రాబాద్ హైదరాబాద్:-జనవరి 4**
. తెలుగు జాతికి ఎన్.టి.ఆర్ ఎంత గోప్పవాడో, వికలాంగుల జాతికి మన సాయిబాబు సాయన్న అంత గొప్పవాడు. అయన చివరి శ్వాసవరకు ఎన్.టి.ఆర్ ధ్యాసతో, అయన ఆశయాలతో, అతి సామాన్య జీవనం, రాజీలేని పేదల పక్షగా తన రాజకీయ జీవితాన్ని కొనసాగించాడు.స్వర్గీయ సాయన్న ఉమ్మడి ఎంపీ.వి.సి.సి వికలాంగుల సంస్థ చైర్మన్ గా, చారిత్రాత్మిక నిర్ణయాలతో వందలాది వికలాంగులకు ఉద్యోగాలు సంస్థకు జాతీయ అవార్డు టి.సి.పీ.సీ లతో వందలాది వికలాగులకు ఐటిఐ శిక్షణ ఇలా ఎన్నో గొప్ప పనులు చేశారు.ఎప్పటికీ మరువలేని మన సాయన్న వికలాంగుల జాతికే గొప్ప ఐకాన్.బడుగు బలహీన వర్గమైన వికలాంగుల హక్కుల కోసం తన కంచు కంఠంతో ఎందరో జీవితాలకు గొప్ప ధైర్యాన్ని ఇచ్చిన మహానాభావుడు.మన స్వర్గీయ సాయన్న దశ దిన కర్మ రేపు 5 జనవరి సోమవారం నాడు అందరు తప్పక హాజరు కావాలని, వికలాంగుల తరపున ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థన
తేదీ స్థలం:
తేది 5 జనవరి, 2026
సోమవారం:
సమయం: 12 గం. లకు
స్థలం: మోక్ష బంకెట్స్,
కర్బలా మైదాన్, నెక్లెస్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్.


## కూచిరాజుపల్లి లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు కార్యక్రమం

**బోనాల కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్న మంథని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెండ్రి రమ,సురేష్ రెడ్డి మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్**



**అక్షర వేదం/మంథని,జనవరి 04:**
మంథని మున్సిపల్ పరిధి ఐదో వార్డ్ ఐదో వార్డు కూచిరాజుపల్లి లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమాన్ని ప్రజలు భక్తి,శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు ముందర బోనాల కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీ.గ్రామ ప్రజలపై అమ్మవారి చల్లని చూపులు,కృపా కటాక్షం పాడి పంటలపై ఉండాలని పెద్దమ్మ తల్లికి నిష్టగా బోనాలను పోసి అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పిస్తారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు..

## మంథని లో సీనియర్ పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం



**అక్షరవేదం/మంథని,జనవరి 4:**
మంథనిలో సీనియర్ పాత్రికేయుని కుటుంబాన్ని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం ఆదివారం రోజున డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం పరామర్శించారు.మంథని కి చెందిన సీనియర్ పాత్రికేయ మిత్రుడు సహస్ర గలం దినపత్రిక తూర్పాటి రాము తండ్రి మొట్టమొదటి ఫోటోగ్రాఫర్ తూర్పాటి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి పెద్దకర్మ లో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మోత్కూరి శ్రీనివాస్, కొడారి మల్లేష్ యాదవ్, మహవాది సతీష్,రామడుగు శ్రీనివాస్,రాజబాబు,రవీందర్,శంకర్, లక్ష్మణ్,వేణు,సంతోష్ గౌడ్, సదువల్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు..

## బైకు అదుపుతప్పి స్తంభాన్ని గుద్ది యువకుడు మృతి



**అక్షర వేదం / మరిపెడ మండలం,భూరాహన్ పురం:-జనవరి 4.**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూరాన్ పురం పరిధిలోని కాటన్ మిల్లు వద్ద బైకు అదుపుతప్పి స్తంభాన్ని గుద్ది యువకుడు మృతి. ఖమ్మం జిల్లా తిరువపాలెం మండలం బచ్చోడు గ్రామం బచ్చోడు తండా కు చెందిన ధరావత్ రవీందర్ సమాచారం. మరిపెడ నుండి బురాన్పురం వైపు వెళుతున్న క్రమంలో జరిగిన దుర్ఘటన.


## ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల మౌలాలి లో సావిత్రీ భాయ్ పులే జయంతి వేడుకలు.





**అక్షర వేదం /ఎల్ బి నగర్ , పోచమ్మ మైదానం, హన్మకొండ :- జనవరి 4**
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాకరంగా నిర్వహిస్తున్న సావిత్రీ భాయ్ పులేజయంతి వేడుకను పోచమ్మ మైదానం సమీపాన గల ఎల్ బి నగర్ లోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల మౌలాలి లో ఘనంగా నిర్వహుచినారు.ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ జోసేఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా సావిత్రీ భాయ్ పులే పటానికి పూల మాలంకృతులను చేశారు. ముఖ్య అతిధిగా పాల్గోన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి ఎఫ్ ఏ సి ప్రదానోపాధ్యాయులు జయ బాలరెడ్డి మాట్లాడుతూ ఆనేక పాఠశాలలు స్థాపించి అందరు చదువుకొనె విధంగా సేవలు అందచేయడమే కాకుండా సమాజం లోని దురాచారాలను రూపు మాపారని అని అన్నారు.ఎస్ జోసేఫ్ మాట్లాడుతూ అప్పుడున్న పరిస్థితులలో సమాజంలోని అసమానతలను తొలగించడానికి ప్రతి ఒక్కరు చదుకోవడం కోసం పాఠశాలలు స్థాపించారని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తయ్యాల శ్రీధరాచార్యులు మాట్లడుతూ సావిత్రీ భాయ్ పులే తొలి ఉపాధ్యాయురాలని అన్నారు .తర్వాత ఉపాధ్యాయినీలు బి సునీత,ఎన్ శ్రీలత,సి.హెచ్ నవ్య లను సన్మానించారు.ఇంకా ఈ కార్య క్రమంలో ప్రాధమిక పాఠశాల మౌలాలి విధ్యార్థినీ విధ్యార్థులు పాల్గోన్నారు.

# బేగంపేటలో ఘనంగా సందల్ ఉత్సవం ప్రారంభం.

**- భక్తిశ్రద్ధలతో పీర్ పహాడ్ ఉర్సు వేడుకలు. రామగిరి**





**అక్షర వేదం,జనవరి 04: రామగిరి**
బేగంపేట గ్రామంలో వెలసిన పీర్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు భక్తుల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉర్సులో భాగంగా ఆదివారం రాత్రి నిర్వహించిన సందల్ ఉత్సవం గ్రామాన్ని భక్తిమయ వాతావరణంతో నింపింది.సంప్రదాయ పద్ధతుల ప్రకారం గ్రామంలో బ్యాండ్ భాజాలతో సందల్ ఊరేగింపును అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ ఉర్సు నిర్వాహకుల ఇంటినుంచి ప్రారంభమైన సందల్ ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా సాగుతూ భక్తుల శ్రద్ధాభక్తులను చాటింది. ఊరేగింపు సాగిన దారి పొడవున భక్తులు సందల్‌కు పూలు సమర్పిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.పీర్ పహాడ్ దర్గా మహాత్మ్యాన్ని స్మరిస్తూ భక్తులు తమ కోరికలు తీర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. హిందూఉముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ ఉర్సు వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భక్తి భావాన్ని చాటారు.సందల్ ఊరేగింపుతో బేగంపేట గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో వెలిగింది. భక్తుల నినాదాలు, ప్రార్థనలు, భజనలు ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితంగా మార్చాయి.ఉర్సు ఉత్సవాలు సోమవారం వరకు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## కిల్లింగ్ లుక్స్‌తో మతులు పోగొడుతున్న ఫరియా అబ్దుల్లా..

# అఖిల్ 'లెనిన్'లో అనన్యపాండే స్పెషల్ సాంగ్



'లైగర్' చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ భామ అనన్యపాండే. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా యూత్‌లో ఆమెకు మంచి ఫాలోయింగ్ దక్కింది. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ సొగసరి ఓ స్పెషల్‌సాంగ్ చేయబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. అక్కినేని అఖిల్ హీరోగా గ్రామీణ రాయలసీమ నేపథ్య కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'లెనిన్'. మురళీకిషోర్ దర్శకుడు. బలమైన సామాజిక అంశాన్ని చర్చిస్తూ తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం మేరకు ఈ సినిమాలోని ప్రత్యేకగీతంలో అనన్యపాండే నర్తించనున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఇప్పటికే చిత్రబృందం ఆమెతో సంప్రదింపులు జరిపిందని, తుది నిర్ణయం కోసం వేచిచూస్తున్నారని తెలిసింది. మాస్ ఆడియెన్స్‌ను ఉర్రూతలూగించే ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న 'లెనిన్' వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఫౌజీ బ్యూటీ అందాల ఫోజులు..

## చూరకత్తి చూపులు.. కవ్వించే నవ్వులు.. ఇమాన్వీ సొగసులు..




ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సంపాదించుకుని ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. కొందుర సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టులుగా సెటిల్ కాగా.. మరికొందరు హీరోయిన్లుగా ఛాన్సులు అందుకుంటున్నారు. అలాంటి వారిలో ఇమాన్వీ ఒకరు.సోషల్ మీడియాలో డ్యాన్స్ వీడియోస్ షేర్ చేస్తూ తెగ పాపులర్ అయ్యింది. అదే క్రేజ్ తో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న ఫౌజీ మూవీలో ఛాన్స్ కొట్టేసింది. ఈ అవకాశం లభించడంతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ.ఇమాన్వి ఎస్మాయిల్.. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఫౌజీ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను 1940ల నేపథ్యంలో యుద్ధం, న్యాయం ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఎరుపు రంగు చీరలో సింపుల్ మేకప్, సహజ లుక్స్ తో కట్టిపడేస్తుంది. చూరకత్తుల్లాంటి చూపులు.. కవ్వించే నవ్వులతో ప్రభాస్ అభిమానులను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.ఢిల్లీలో పుట్టిపెరిగిన ఇమాన్వీకి డ్యాన్స్ అంటే చాలా ఇష్టం. ఎంబీఏ పూర్తి చేసి డ్యాన్స్ పై ఆసక్తి ఉండడంతో నిత్యం డ్యాన్స్ ప్రాక్టీస్ చేసింది. తండ్రి ప్రోత్సాహంతో యూట్యూబ్ ఛానల్ స్టార్ట్ చేసి.. ఫుల్ టైం డ్యాన్సర్ గా మారిపోయింది. ఈవెంట్స్, రీల్స్ చేసి పాపులర్ అయ్యింది. ఆమెకు ఇన్ స్టాలో 7 లక్షల ఫాలోవర్స్ ఉన్నారు.

# మెగా బ్లాస్ట్.. చిరంజీవి 'మన శంకరవర ప్రసాద్ గారు' ట్రైలర్ విడుదల




అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి, స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'మన శంకరవర ప్రసాద్ గారు'. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్ర బృందం ఈరోజు తిరుపతిలో గ్రాండ్‌గా విడుదల చేసింది. ట్రైలర్ అంతటా అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, చిరంజీవి టైమింగ్ హైలైట్‌గా నిలిచాయి. చిరంజీవి తన వింటేజ్ కామెడీ అండ్ యాక్షన్ మేనరిజమ్స్‌తో అభిమానులను అలరించారు.ఈ సినిమాలో మరో విశేషం ఏమిటంటే, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ట్రైలర్ చివరిలో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశం థియేటర్లలో నవ్వుల పువ్వులు పూయించడం ఖాయమని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం అదిరిపోయింది.



# అతడికి పడిపోయా.. చూడగానే ఫిదా అయిపోయా..

## -హీరోయిన్ వైష్ణవి చైతన్య..

వైష్ణవి చైతన్య.. సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తక్కువ సమయంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. షార్ట్ ఫిల్మ్ ద్వారా యూట్యూబ్ స్టార్ గా మారిన వైష్ణవి.. బేబీ సినిమాతో హీరోయిన్ గా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.నటిగా ఫస్ట్ మూవీతోనే సక్సెస్ అయిన వైష్ణవి వరుస అవకాశాలతో దూసుకుపోతుంది. ఈరోజు (జనవరి 4న) వైష్ణవి చైతన్య పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమెకు సంబంధించిన విషయాలు నెట్టింట వైరల్ గా మారాయి. వైష్ణవి చైతన్య పక్కా హైదరాబాదీ అమ్మాయి.స్కూల్లో చదువుతున్న రోజుల్లోనే కుటుంబ బాధ్యతలు తీసుకుంది. పెళ్లిళ్లు, డ్యాన్స్ ఈవెంట్లలో బ్యాగ్రౌండ్ డ్యాన్సర్ గా వర్క్ చేసింది. హీరోయిన్ కావాలని ఎన్నో కలలు కంది. అవకాశాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగింది. ఆ తర్వాత నెమ్మదిగా షార్ట్ ఫిల్మ్ చేసి యూట్యూబ్ లో పాపులర్ అయ్యింది.బేబీ సినిమాతో నటిగా మారింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి అనుష్క అంటే చాలా ఇష్టమని.. ఆమె ఏం చేసినా ఎలా ఉన్నా నచ్చుతుందని తెలిపింది. ఒక్క మాటలో చెప్పాలంటే అనుష్క తనకు ఫీమేల్ క్రష్ అని చెప్పుకొచ్చింది.అలాగే ఇండస్ట్రీలో తాను ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనికి పెద్ద ఫ్యాన్ అని చెప్పుకొచ్చింది. దేవదాసు సినిమా చూసినప్పటి అతడి నటనకు ఫిదా అయ్యానని అన్నారు. పార్టీలు, ఫంక్షన్స్ కంటే ఒంటరిగా గడపడమంటేనే ఇష్టమని చెప్పుకొచ్చింది.